క్లుప్తంగా

నియమ నిష్టలతో దీక్ష చేయాలి



సామూహిక ప్రార్థనలకు హాజరైన ముస్లింలు

రాయదుర్గంటౌన్: ముస్లింలు నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేయాలని మౌలానాలు, హాఫీజ్ అన్నారు. పట్టణంలో మొత్తం 26 మసీదుల్లో శుక్రవారం ప్రత్యేక జోహర్ నమాజ్‌కు పెద్ద ఎత్తున ముస్లింలు హాజరయ్యారు. రాత్రి ఇషా నమాజ్ తర్వాత ప్రత్యేక తరావీ నమాజ్ (ఖురాన్ పఠన) కూడా ముస్లింలు భక్తిశ్రద్ధలతో చేస్తున్నారు.

విశ్వసనీయతకు పట్టం కట్టండి



ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రాయదుర్గం రూరల్: విశ్వసనీయతకు పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని గ్రామదట్ల, చదం గ్రామాల్లో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, కోఆప్షన్ సభ్యులు దిలావర్ బాషా, ఆర్టీ కాంతారెడ్డి, శివారెడ్డి, ఉడేగోళం సహకార సంఘం అధ్యక్షుడు భీమన్నతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో పాటిల్ రఘునాథ్ రెడ్డి, జగ్గారెడ్డి, కావళి గంగిరెడ్డి, లోక్‌నాథ్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, నారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కావళి రాజు, ఓంకార్, గంగిరెడ్డి, పాతన్న, కుమార్ స్వామి, రామాంజనేయులు, వెంకటరామిరెడ్డి, రాయంపల్లి నగేష్, వీరాపురం మహేష్, ఆంజనేయులు, గొర్ల రామాంజి, వై. బొమ్మయ్య, కొంతానపల్లి తిప్పారెడ్డి, మధుసూదన్ రెడ్డి, మల్లాపురం వెంకటరెడ్డి, చదం సర్పంచ్ వెంకటేశులు, విజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

చేతి వృత్తిదారుల సంక్షేమానికి కృషి



అసోసియేషన్ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: పట్టణంలోని చేతివృత్తిదారుల సంక్షేమానికి మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి కృషి చేశారని పార్టీ యువజన విభాగం రాయలసీమ జిల్లాల జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం హమాలీ కాలనీలో ప్రైవేట్ ఎలక్ట్రికల్, ప్లంబర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని విశ్వేశ్వరరెడ్డిని కోరారని, వెంటనే ఆయన ప్రజాప్రతినిధులు చర్చించి 3 సెంట్ల స్థలం కేటాయించారన్నారు. సర్పంచ్ లలితమ్మ, ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, ఓబన్న, బసవరాజు, అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణ పనులకు భూమిపూజ

ఉరవకొండ: స్థానిక ఇందిరానగర్‌లోని 8వ లైన్‌లో రూ.2లక్షలతో చేపట్టిన తాగునీటి పైప్‌లైన్ నిర్మాణానికి యువనేత ప్రణయ్‌రెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. ఐదో లైన్‌లో మరో రూ.2 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ అంగదాల గీత, ఉప సర్పంచ్ వన్నప్ప, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు చందా చంద్రమ్మ, తిప్పయ్య, నాయకులు ఏసీ ఎర్రిస్వామి, బసవరాజు, కొడిగిగోవిందు, ఓబన్న, అంగదాల అంజి, జోగిభీమ పాల్గొన్నారు.

ఒత్తిడిని అధిగమిస్తే మెరుగైన ఫలితాలు



పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు

రాయదుర్గంటౌన్: ఈ నెల 18 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఒత్తిడిని అధిగమించి ప్రణాళికతో చదివి, పరీక్షలు రాస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని మేధావులు, ఉపాధ్యాయులు అంటున్నారు. పదో తరగతి పరీక్షలకు రాయదుర్గం, కళ్యాణదుర్గం, నియోజకవర్గం పరిధిలో అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. రాయదుర్గం నియోజకవర్గంలో 4,539 మంది, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 3,503 మంది, ఉరవకొండ నియోజకవర్గంలో 3,845 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన మొత్తం 11,887 మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య, చిత్రంలో ఎమ్మెల్యే శంకరనారాయణ



కార్యక్రమానికి హాజరైన మహిళా సంఘాల సభ్యులు

బ్రహ్మసముద్రం: మహిళా సాధికారతే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య , పార్లమెంట్ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ , పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. శుక్రవారం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని ఆర్టీటీ స్కూల్ ఆవరణలో వైఎస్సార్ చేయూత నాల్గో విడత సంబరాల సభ నిర్వహించారు. వైఎస్సార్ చేయూత మెగా చెక్కు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి , జెడ్పీటీసీ ప్రభావతి , ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు, నాయకురాలు చందన శివాజీ, ఎంపీటీసీ నాగలక్ష్మి , ఏడీఏ రాధారాణి , ఏపీఎం లీలామణి, నాయకులు దొణస్వామి, ఎమ్మెస్ రాయుడు , తిప్పేస్వామి, ప్రజాప్రతినిధులు , అధికారులు , వైఎస్సార్‌సీపీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

ఎరడికెరలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ శుక్రవారం చేశారు. ఎంపీ తలారి రంగయ్య సొంత నిధులతో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. స్థానిక సర్పంచ హరిజన అంజనమ్మ ,నాయకులు ఎరడికెర ఎర్రిస్వామి , నజీర్ , తిప్పేస్వామి గౌడ్, ఎల్లప్ప , పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం

కంబదూరు: మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీ, సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ చేయూత నాలుగో విడత చెక్కు పంపిణీ చేశారు. అనంతరం 2,998 మంది లబ్ధిదారులకు సంబంధించి రూ.5.62 కోట్ల మెగా చెక్కు అందించారు. కార్యక్రమంలో డీపీఎం సత్యనారాయణ, ఎంపీడీఓ సుధాకర్ రాజు, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ కన్వీనర్ సాకే గంగాధర్, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామ్మోహన్, వైస్ ఎంపీపీ బీమేష్, మహిళా నాయకురాలు చందన శివాజీ, సర్పంచులు చంద్రశేఖర్, లక్ష్మీదేవమ్మ, అమర్, ఎంపీటీసీలు బసప్ప, మారెన్న, సోమశేఖర్, ఈరన్న, నాగరాజు, నరేంద్ర, అనుబంధ విభాగాల జిల్లా నాయకులు వెంకటప్ప, క్రాంతి,రవి, అబ్బాస్, ఏసీ రాధారాణి, ఏపీఎం రాజశేఖర్ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం పట్టణ నడిబొడ్డున మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎంపీ రంగయ్య శుక్రవారం భూమిపూజ చేశారు. పట్టణంలోని టీ సర్కిల్ సమీపంలో నూతన మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభించారు. రూ.10 కోట్లతో అధునాతనంగా జీప్లస్ టు పద్ధతిలో భవనం నిర్మించనున్నారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు సుమారు 64 గదులు నిర్మించనున్నారు. పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నరసారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, ఎంపీపీ మారుతమ్మ, కౌన్సిలర్లు అర్చన, పరమేశ్వరప్ప,లక్ష్మన్న, కోఆప్షన్ అఫ్జల్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

బాలల బీమా ప్రీమియం చెల్లించిన ఎంపీ

కళ్యాణదుర్గం:నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బాలల బీమా ప్రీమియాన్ని ఎంపీ తలారి రంగయ్య చెల్లించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎంఈఓలకు అందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 33,637 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 చొప్పున రూ.1,68,185 చెల్లించారు.

కుందుర్పిలో సమస్యల పరిష్కారం

కుందుర్పి: మండలంలో వారం రోజుల్లో ఎంపీ రంగయ్య సమస్యలు తీర్చారు. కుందుర్పిమ్మ కొండపైకి నీటి ట్యాంక్ ఏర్పాటు చేయడం, ఐదు తాగునీటి బోరుబావులు తవ్వించారు. సీసీ రోడ్లు పూర్తి చేయించారు. సర్పంచ్ మారుతేశ్వరి, ఆమె భర్త రామమూర్తి చొరవతో సమస్యలు పరిష్కారమయ్యాయి.





వైఎస్సార్ చేయూత మెగా చెక్కు అందిస్తున్న ఎంపీ రంగయ్య, పాల్గొన్న మహిళలు

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: మండలంలోని హులికల్లుకు చెందిన టీడీపీ నాయకులు పలువురు వైఎస్సార్‌సీపీలోకి చేరారు.శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పి.చిత్తయ్య, తలారి దొణతిమ్మ, హరిజన హనుమన్న, హరిజన వన్నూరుస్వామిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హనుమంతరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, యువ నాయకులు మల్లి, తిమ్మరాజు, రమేష్, పుష్పరాజ్, శీనా, రాము, ఎర్రిస్వామి, మురళి, మహేష్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలోని జెక్కిరెడ్డిపల్లికి చెందిన గొల్ల రామ్మూర్తి అనే టీడీపీ కార్యకర్త మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీ తలారి రంగయ్య సమక్షంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాడు. కార్యక్రమంలో వార్డు మెంబర్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు. నూతిమడుగుకు చెందిన శ్రీరాములు, చెర్లోపల్లికి చెందిన వన్నూర్‌స్వామికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు.

ఉరవకొండ: మండలంలోని షేక్షానుపల్లికి చెందిన టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. శుక్రవారం ఉరవకొండలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో షేక్షానుపల్లికి చెందిన 11 మంది టీడీపీ నాయకులు గౌరవ శ్రీరాములు, గౌరవరాముడు, గజేంద్ర, పెద్దమహ్మద్, రాముడు, లింగమూర్తి, సురేంద్ర, భాస్కర్, మల్లయ్య, ఓబులేసు, ప్రసాద్, రామిరెడ్డి తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు సీపీ వీరన్న, అశోక్, బసవరాజు, షేక్షానుపల్లి నాయకులు అయ్యప్పరెడ్డి, నాగరాజు, వన్నూర్‌స్వామి, రాజప్ప, నాగరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

కళ్యాణదుర్గం: పట్టణంలోని రాచప్పబావి వీధికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీలోచేరారు. శుక్రవారం రాత్రి ఎంపీ తలారి రంగయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బండమీద రామాంజనేయులు, మల్లేశ్, రాము, తలారి వంశీ, కిరణ్‌లో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.



మాజీ ఎమ్మెల్యే విశ్వ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న నాయకులు



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ రంగయ్య

ఇంటి ముంగిటకే వైద్యసేవలు



హావళిగిలో బ్రోచర్లు విడుదల చేస్తున్న దృశ్యం

విడపనకల్లు: మండలంలోని హావళిగిలో సర్పంచు గీతమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి,ఎంపీటీసీలు రాజమ్మ,కళావతి,వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కరణం భీంరెడ్డి, రఘురాం, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఆరోగ్య వైద్య సిబ్బంది,ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి రక్ష

బొమ్మనహాళ్: ప్రజారోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రక్ష అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శుక్రవారం నేమకల్లులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలించారు. వైద్యాధికారిణి మల్లీశ్వరి, మార్కెట్ యార్డు చైర్మన్ బో ద రాజు నాయక్, వైఎస్సార్‌సీపీ పార్టీ ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచ్ పరమేశ్వర, ఎంపీటీసీ చిక్కణ్ణ, నాయ కులు ఈశ్వరరెడ్డి, ఎంసీహెచ్ రాజ్ కుమార్, వన్నూరుస్వామి, సుదర్శన్‌రెడ్డి, అంజిరెడ్డి, కోటేశ్వరరెడ్డి, వెంకటేశులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని పెరుగుపాళ్యం లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ తరుణ సాయి, జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు, ఈఓఆర్డీ రఘురామరావు, ఎంపీటీసీ మూర్తి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బెళుగుప్ప: నరసాపురంలో జగనన్న సురక్ష-2 క్యాంపు నిర్వహించి, 270 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈఓఆర్‌డీ మాధవరెడ్డి, వైద్యాధికారులు చంద్రశేఖర్‌నాయక్, హర్షవర్ధన్, ప్రియాంక, రుషికేష్, లోకేష్‌కుమార్ పాల్గొన్నారు.

సామాజిక స్పృహ పెంచుకోవాలి

రాయదుర్గం రూరల్: విద్యార్థులు సామాజిక స్పృహ పెంచుకోవాలని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘురామమూర్తి అన్నారు. మండలంలోని కొంతానపల్లిలో కేటీఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారి డి.నారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను సర్పంచ్ విశ్వనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రామకృష్ణ, దొడ్డనాగప్ప, అధ్యాపకులు లక్ష్మీనారాయణ, బాల నరసింహులు, దేవదాసు, రవికుమార్, వెంకటేష్, మంజునాథ, ప్రశాంత్, రఘు, పంచాయితీ కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో మహిళలకు అగ్రస్థానం

- మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న విశ్వేశ్వరరెడ్డి

వజ్రకరూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళలకు అగ్రస్థానం కల్పించారని మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వైఎస్సార్ చేయూత సంబరాల్లో భాగంగా మెగా చెక్కు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో మహిళలకు అగ్రస్థానం ఇచ్చారరన్నారు. ప్రభుత్వం అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకాన్నీ మహిళల పేరిట విడుదల చేశారన్నారు. జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు తేడాను గమనించాలని మహిళలను కోరారు. ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం 3,149 మంది లబ్ధిదారులకు రూ.5.9 కోట్ల మెగా చెక్కు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలలిత, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీపీ.వీరన్న, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, మండల కార్యదర్శి నల్లబోతులరాజు, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, సర్పంచులు మోనాలిసా, కమలమ్మ, సురేంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, శివాజీనాయక్, బాల్యం సుంకులమ్మ, జ్యోతిబాభాయి, ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికాంతరెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాకెట్ల బాబు, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, ఎంఎల్ఓ తేజేశ్వరరెడ్డి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు ముష్టూరురెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, వైకేపీ ఏసీ రవీంద్రబాబు, ఏపీఎం గుణశ్యాం, గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావు, మాజీ సర్పంచు గోవిందు, నాయకులు వీరభద్రగౌడ్, ఓబులేసు, ప్యాపిలివీరా, ప్యాపిలి కిష్టప్ప, సామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విడపనకల్లు: మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. గడేకల్లు గ్రామానికి చెందిన బోయ రాము కుటుంబానికి రూ.3 లక్షలు,దుర్గమ్మ కుటుంబానికి రు.48 వేలు చెక్కులను అందజేశారు. ఎంపీపీ కరణం పుష్పావతి, భీంరెడ్డి, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, హంపయ్య, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆరోగ్యానికి భరోసా

వజ్రకరూరు: నిరుపేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్‌తో భరోసా కలుగుతోందని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 14 మందికి రూ.23.12 లక్షల చెక్కులు అందించారు.



వజ్రకరూరు సభకు తరలివచ్చిన మహిళలు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన



లింగదహాళ్‌లో హెల్త్ సెంటర్ శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

- సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

బొమ్మనహాళ్: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మండలంలోని ఏలంజిలో రైతు భరోసా కేంద్రం, లింగదహాళ్‌లో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ సెంటర్, ఉంతకల్లులో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ సెంటర్, బొమ్మనహాళ్‌లో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, కల్లుదేవనహళ్లిలో రైతు భరోసా కేంద్రం, బొల్లనగుడ్డంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గోవిందవాడలో గ్రామ సచివాలయం, దర్గాహొన్నూరులో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరించారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయమ్మ, పీఆర్ డీఈఈ రామమోహన్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ బోజరాజు నాయక్, మండల కన్వీనర్ రామాంజినేయులు, పార్టీ ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, సీనియర్ నాయకులు ఈశ్వరరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, పయ్యావుల సత్యన్న, లోకేష్, సర్పంచులు పరమేశ్వర, ముక్కన్న, లింగన్న, వన్నూరుస్వామి, గాదిలింగ, ఆంజనేయులు, శంకుతలమ్మ, ఎంపీటీలు కందేపల్లి రమేష్, కొత్తూరు తిమ్మప్ప, వనజాక్షి, యువరాజ్‌స్వామి, వెంకటేశులు, నాయకులు లాలుసాబ్, ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, ఫొటో బసవరాజు, శీన, తిప్పయ్య, జయరామ్‌రెడ్డి, సూర్యప్రతాప్ రెడ్డి, దానరెడ్డి, డాక్టర్ బసప్ప, కోటేశ్వరరెడ్డి, వన్నూరుస్వామి, పెద్దిరెడ్డి, హనుమంతరెడ్డి, చిదానంద తదితరులు పాల్గొన్నారు.



కణేకల్లులో ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న మెట్టు

ఇళ్ల పట్టాలు పంపిణీ

కణేకల్లు: మండల కేంద్రంలో సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పేదలకు ఇళ్ల పట్టాలు శుక్రవారం పంపిణీ చేశారు. తొలుత కణేకల్లు-4 గ్రామ సచివాలయ నూతన భవనాన్ని సర్పంచు నిర్మల, జెడ్పీటీసీ సభ్యురాలు డి.పద్మావతి, వైస్ ఎంపీపీ లీలావతితో కలిసి ప్రారంభించారు. కళేకుర్తిలో వెల్‌నెస్ సెంటర్, యర్రగుంటలో సచివాయలం, జక్కలవడికిలో ఆర్‌బీకే, పులచెర్లలో సచివాలయ-1, 2 నూతన భవనాలు, ఆర్‌బీకే భవనాలను ప్రారంభించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గూడెన్న, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, కణేకల్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కన్న, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, సర్పంచులు భాస్కర్‌రెడ్డి, వన్నూరమ్మ, శారదమ్మ, బోయ రవి, సూర్యదేవర ప్రకాష్‌చౌదరి, ఎంపీటీసీలు వెంకటరెడ్డి, వన్నూరుషా, మార్కెట్‌యార్డు మాజీ చైర్ పర్సన్ ఉషారాణి, మాజీ సర్పంచు పాటిల్ చెన్నకేశవరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, నాయకులు యంద్రకాయల వన్నూరప్ప, కెనిగుంట రామిరెడ్డి, జక్కలవడికి హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మామిడిలో సస్య రక్షణ చర్యలపై అవగాహన

శెట్టూరు: మండలంలోని బచ్చేహళ్లిలో మామిడి పంటలో రైతులు పాటించాల్సిన సస్యరక్షణ చర్యలపై హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ రత్నాచార్యులు శుక్రవారం అవగాహన కల్పించారు. హార్టికల్చర్ అధికారులు గౌసియా, రత్నకుమార్, మంజునాథ, ఏఎఫ్ ఎకాలజీ సిబ్బంది రుద్రయ్య, రైతులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: కాలువపల్లి ,కోనంపల్లి గ్రామాల్లో రైతులు సాగుచేసిన చీనీ తోటలను ఉద్యానశాఖ ఏపీఎంఐపీ రాష్ట్రస్థాయి అధికారిక బృందం సభ్యులు శుక్రవారం పరిశీలించారు. ఉద్యానశాఖ ఓఎస్‌డీ ఏపీఎంఐపీ పీడీ రమేష్, ఉద్యానశాఖ, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి అజయ్‌కుమార్ చీనీ తోటలను పరిశీలించారు. పీఎంఎఫ్ఎంఈ యంగ్ ప్రొఫెషనల్ జిల్లా ఇన్‌చార్జ్ అలెన్‌మాథ్యూ, ఏఎఫ్ ఎకాలజీ అధికారి శంకర్‌నాయక్, ఉద్యానశాఖ అధికారి కృష్ణతేజ, ఆర్‌బీకే సిబ్బంది రోజా పాల్గొన్నారు.

నేడు ఇంటింటికీ మన విశ్వన్న

వజ్రకరూరు: మండలంలోని గడేహోతురు, చిన్నహోతురు, పొట్టిపాడు గ్రామాల్లో శనివారం ఇంటింటికీ మన విశ్వన్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తది తరులు తరలిరావాలని కోరారు.

ఉత్సవ మూర్తుల ఊరేగింపు

ఉరవకొండ: గవిమఠం చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారు నాగభరణ వాహనంపై భక్తులకు శుక్రవారం దర్శనమిచ్చారు. ఉత్సవమూర్తులను ఊరేగింపుగా ప్రత్యేక వాహనం వద్దకు తీసుకొచ్చారు. అనంతరం ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి, తిరిగి యదాస్థానానికి చేర్చారు.

తగ్గుపర్తిలో ప్రచారం

బెళుగుప్ప: మండలంలోని తగ్గుపర్తిలో సంక్షేమ పథకాలపై వైస్ ఎంపీపీ పుష్పావతి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. మహిళా కమిటీ సభ్యులు పద్మావతి, శివమ్మ, లక్ష్మీకాంత, కవిత, మారెక్క, నాయకులు రాజగోపాల్, ఎస్‌కే ఎర్రిస్వామి, చంద్ర, నరేంద్ర పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థి వైద్యానికి ఆర్థికసాయం

శెట్టూరు: వెన్నెముక దెబ్బతిని ఇబ్బంది పడుతున్న యాటకల్లుకు చెందిన విద్యార్థి భానుప్రకాష్‌కు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బద్దేనాయక్ రూ.20వేల ఆర్థిక సాయం శుక్రవారం అందించారు. స్థానిక సర్పంచ్ ఈరన్న, ఉపాధ్యాయులు ఫణీంద్ర, ట్రస్ట్ సభ్యులు సురేష్, తిప్పేస్వామి, లోకేష్, మహాలింగ పాల్గొన్నారు.

విధుల్లో చేరిన వైద్య సిబ్బంది

రాయదుర్గం: రాయదుర్గం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా టీజీఆర్ సునిల్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టినట్లు ఏఓ ఎండీ మహ్మద్‌బాష తెలిపారు. సీనియర్ అసిస్టెంట్లుగా అనిల్‌కుమార్ శింగనమల నుంచి, సాయిరామ్‌ప్రసాద్ అనంతపురం సీఏడీ నుంచి బదిలీపై వచ్చారన్నారు. గైనిక్ వైద్యురాలు రాధ కొత్తచెరువు నుంచి వచ్చినట్లు తెలిపారు. డాక్టర్ ఉమామహేశ్వర్‌కు సివిల్ సర్జన్ స్పెషలిస్ట్‌గా పదోన్నతి లభించినట్లు తెలిపారు.

కుక్కలదాడిలో గొర్రె పిల్లల మృతి

ఉరవకొండ: స్థానిక జామాలుద్దీన్ ఖాద్రీ దర్గా సమీపంలో శ్రీనివాసులు అనే పెంపకందారుడికి చెందిన 20 గొర్రె పిల్లలు వీధి కుక్కల దాడిలో మృతిచెందాయి. మొత్తం రూ.1.40 లక్ష నష్టపోయినట్లు పెంపకందారుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

గర్భిణులు నీరు అధికంగా తాగాలి

కూడేరు: ఎండ తీవ్రత ఉన్నందున గర్భిణులు వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు అధికంగా నీరు తాగాలని మండల వైద్యాధికారిణి ఉన్నతి సూచించారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో గర్భిణులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ ఉన్నతి మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, సూపర్ వైజర్ రవీంద్ర, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా వినియోగదారుల దినోత్సవం

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలో వినియోగదారుల దినోత్సవాన్ని శుక్రవారం ఎస్వీజీఎం డిగ్రీ కళాశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.

ప్రకృతి వ్యవసాయంతోనే ఆర్థిక పురోగతి

కుందుర్పి: మండలంలోని అప్పిలేపల్లి పంచాయతీలో ఆర్డీటీ ఆధ్వర్యంలో రైతులకు పండ్లతోటల పెంపకంపై అవగాహన కల్పించారు. హార్టికల్చర్ అధికారి గౌషియా బేగం, వ్యవసాయ ఆర్డీటీ కోఆర్డినేటర్ రుద్రయ్య, ఎంటీఎల్ అరుణ్, సర్పంచు అతావుల్లా తదితులు ఉన్నారు.

పౌష్టికాహార పక్షోత్సవాలు

బ్రహ్మసముద్రం : మండల కేంద్రంలో అంగన్ వాడీ పౌష్టికాహార పక్షోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ లక్ష్మీప్రసన్న హాజరయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కుమార్ , ఎంఈఓ ఓబుళపతి , ఏఓ నందకిశోర్ , సూపర్‌వైజర్లు ఖాసీంబీ, రామాంజనమ్మ పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ అంజినమ్మ పౌష్టికాహార పక్షోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్ జయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ కొళాయి కనెక్షన్

గుమ్మఘట్ట: మండలంలోని జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ కొళాయి కనెక్షన్ పనులు శుక్రవారం ప్రారంభించారు. గొల్లపల్లి , గలగల సర్పంచులు అనంతమ్మ, హేమక్క, ఎంపీటీసీ నాగలక్ష్మీ, పరమేశ్వరప్ప, రాజశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ విజయేంద్ర,మాజీ ఎంపీటీసీ తిప్పేరుద్ర, పీఏసీఎస్ అధ్యక్షులు గజ్జని రామప్ప పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ బలగాల కవాతు

బెళుగుప్ప: మండల కేంద్రంలో ఎస్ఐ శివ ఆధ్వర్యంలో బీఎస్ఎఫ్ బలగాల కవాతు నిర్వహించారు. త్వరలో ఎన్నికలు జరగనున్నాయని, ప్రశాంత వాతావరణానికి ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు.

22న బహిరంగ వేలం

కూడేరు: మండల కేంద్రంలోని శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద పూజాసామగ్రి విక్రయ దుకాణం ఏర్పాటు, సప్లయర్స్ అద్దెకు ఇచ్చేందుకు ఈనెల 22న బహిరంగ వేలం ఉంటుందని ఈఓ రమేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు.